# నవభూమి



## జిల్లా అనుబంధం

27 సెప్టెంబర్,2024 శుక్రవారం పేజీలు:9

www.epaper.navabhoomi.in




# విద్యతో సమాజంలో సమానత్వం సాధ్యం

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- వీరవనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం
- వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం,నవభూమి బ్యూరో, సెప్టెంబర్ 26:** విద్యతో మాత్రమే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా, వైరా రోడ్డులో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మహనీయుల జయంతి వేడుకల సందర్భంగా వారి జీవితం నుంచి మనం ఏం నేర్చుకోవాలనే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. సమాజంలో మార్పు కావాలని, నవ సమాజ నిర్మాణం కావాలని ప్రతి ఒక్కరు ఆశిస్తారని, కాని ఆ




దిశగా పని చేసిన గొప్ప వ్యక్తుల్లో చాకలి ఐలమ్మ ఒకరని కలెక్టర్ అన్నారు. మన చుట్టూ సమాజంలో ఎక్కడైనా దౌర్జన్యాలు, దుర్మార్గాలు జరుగుతుంటే దానిని మనమే ఆపాలని, సామాన్యులు కూడా అసామాన్యమైన పనులు చేయగలరని చాకలి ఐలమ్మ నిరూపించారన్నారు. చైతన్యంతో ఎవరైనా నవ సమాజం నిర్మాణం కోసం కృషి చేయవచ్చని తెలిపారు. ప్రపంచంలోనే భారత దేశం అతి గొప్ప దేశమని, ఇక్కడ ప్రతి ఒక్కరూ సమానమని మనం ముందుగా భావించాలని, కుల, మత, ప్రాంత, వర్ణ మొదలగు భేదాలను తొలగించాలని, దీని కోసం చదువును ఆయుధం చేసుకోవాలని, విద్యతో మాత్రమే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని కలెక్టర్ అన్నారు. విద్య మహిళలకు చాలా కీలకమని, పాఠశాలల సందర్శనలో బాలికలు అధికంగా కనపడ్తుండటం చాలా సంతోషంగా ఉందని, నవ సమాజ నిర్మాణం కోసం ఆ బాలికలే బాటలు వేస్తారని కలెక్టర్ తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి



చెప్పిన వీర వనిత అని అన్నారు. నేటి సమాజంలో కత్తి కంటే కలం (పెన్ను) గొప్పదని, ప్రతి ఒక్కరికి చదువు యొక్క ప్రాముఖ్యత తెలిసిందని అన్నారు. మన భవిష్యత్తు తరాలు మరింత సురక్షితంగా, మంచి వాతావరణంలో జీవనం గడపాలని, మనం పడిన ఇబ్బందులు వారు పడవద్దని ఆశిస్తూ మనమంతా పనిచేయాలని అన్నారు. ప్రజలకు ఉన్న ఇబ్బందులను తొలగించేందుకు అధికార జిల్లా యంత్రాంగం 24 గంటలపాటు అందుబాటులో ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జి. జ్యోతి, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, ఎస్సీ సాధన కమిటీ అధ్యక్షురాలు కే. శ్రీలక్ష్మి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దుంపటి నగేష్, బీసీ సంఘం అడ్వకేట్ మేకల సుగుణారావు, కల్లుగీత సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి అంజయ్య, జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు పిండిప్రోలు రామ్మూర్తి, చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర



ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటప్పయ్య, ప్రొఫెసర్ డా. బి.వి. రాఘవులు, రజక సంఘం జక్కుల వెంకట రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేంకటేశ్వర్లు, తుపాకుల వెంకన్న, యడవల్లి భాస్కర్, బిసి సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బయో మైనింగ్ ద్వారా చెత్త నియంత్రణ

- కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం సెప్టెంబర్ 26 నవభూమి ప్రతినిధి:** గురువారం మున్సిపాలిటీల్లో డంపింగ్ యార్డ్ లు ప్రక్షాళన కోసం బయో మైనింగ్ విధానం పై ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ లోని డంపింగ్ యార్డ్లలో బయో మైనింగ్ విధానంలో చెత్త ను శుద్ధి చేసేందుకు వీలుగా అన్ని పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ బయో మైనింగ్ విధానం ద్వారా డంపింగ్ యార్డ్ లో భారీగా పేరుకుపోయిన చెత్తను మిషన్ల ద్వారా శుద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. వివిధ పరిమాణంలో ఉన్న వ్యర్ధాలు అంటే ప్లాస్టిక్ బాటిళ్లు, కొబ్బరి బోండాలు, రాళ్లు, బట్టలు వంటివి, ప్లాస్టిక్ మెటీరియల్ లోను రీసైక్లింగ్ చేయగలిగినవి, రీసైక్లింగ్ చెయ్యలేనివి వివిధ దశలలో బయటకు వస్తాయన్నారు. గ్లాస్ ను కూడా ఫర్నేస్ లో వేసి రీసైకిల్ చేసి, అన్ని వేరు వేరు చేయగా వచ్చిన మెటీరియల్ ను వర్మీ కంపోస్ట్ గా మార్చగలిగే మ్యాన్యుర్ ను పార్కుల్లో మొక్కలకు, డివైడర్ లో మొక్కలకు ఎరువుగా ఉపయోగపడుతుందని, మిగిలిన రాళ్లను లో లెవెల్ ఏరియాను కప్పి పెట్టడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. అదేవిధంగా ప్లాస్టిక్




వ్యర్థాలను రీసైకిలింగ్ చేసే కంపెనీలకు అమ్మడం ద్వారా మున్సిపాలిటీకి ఆదాయం చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీలలో బయోమైనింగ్ ప్లాంటును ప్రారంభించడానికి తగిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చెత్తశుద్ధి అనంతరం డంపింగ్ యార్డ్ లోని కాళీ ప్రదేశాలలో సుబాబులు, జామాయిల్ సాగు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లా లోని నాలుగు మున్సిపాలిటీలలో ఆదాయ వనరులుగా బాంబో మొక్కలు మరియు బాదం మొక్కలు సాగు చేయడం ద్వారా ఆదాయం సమకూరుతుందని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, ఆర్డీవోలు దామోదర్ రావు, మధు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా కాలుష్య నివారణ అధికారి రవీందర్ నాలుగు మున్సిపాలిటీల కమిషనర్లు పాల్గొన్నారు

# తెలంగాణ వీరవనిత ఐలమ్మ

- ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం సెప్టెంబర్ 26 నవభూమి ప్రతినిధి:** జిల్లా ఎస్పీ కార్యాలయంలో తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, పోలీస్ అధికారులు, కార్యాలయ సిబ్బంది ఆమె చిత్రపటానికి గురువారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ వీరవనిత చిట్యాల ఐలమ్మ సెప్టెంబరు 26,1895లో జన్మించి చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి అని తెలిపారు. వెనుకబడిన కులంలో జన్మించి కులవృత్తే జీవనాధారంగా జీవిస్తున్న చాకలి ఐలమ్మ కు దళారులతో ఎదురైన అవమానాలకు ఎదురొడ్డి వారిపై నిర్విరామ పోరాటం చేసి దొరల పాలనకు చరమగీతం పాడిన వీరమహిళ అని అన్నారు.ఆమె పోరాటంతో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు దక్కిందని తెలిపారు. ప్రపంచానికి తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన ఐలమ్మ జీవితం ఆదర్శనీయమని అన్నారు. 1985లో మరణించిన ఐలమ్మ పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. ఆమె పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని



ఎవరికైనా సమస్య ఉందని తెలిస్తే మన వంతు సహాయంగా న్యాయపరంగా వారి తరఫున పోరాడే విధంగా మనం జీవనాన్ని సాగించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సమ సమాజ స్థాపన కోసం బాధ్యతగా తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు, శ్రీనివాస్, సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఎంటిఓ సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, కార్యాలయ ఏవో జయరాజు పాల్గొన్నారు

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



**టేకులపల్లి సెప్టెంబర్ 26 నవభూమి ప్రతినిధి:** టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ, భూమి కోసం, భుక్తి కోసం, బానిస విముక్తి కోసం పోరాడిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కళాశాల ప్రిన్సిపాల్ బి సులోచన రాణి కళాశాలలోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడం జరిగినది. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా ప్రతిస్పందించి సమస్యల పరిష్కారం సత్వరమే జరగాలని అధికారులకు కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బసవమ్మ, సత్యవతి, ముంతాజ్ అలీ, శంకర్రావు, వేణుగోపాల్, శ్రీనివాస్ రావు, బాబురావు, యాకూబ్, వరలక్ష్మి, ప్రమోద్ కుమార్, నాగేశ్వరరావు, ఆఫీస్ స్టాఫ్ రమేష్, రవి, సాంబయ్య మొదలైనవారు పాల్గొన్నారు.

## 29న ఖమ్మంలో మాదిగల మేలుకొలుపు యాత్ర

### మాదిగ జేఏసి జిల్లా ఉపాధ్యక్షులు దేపంగి వెంకటరమణ



**అశ్వాపురం సెప్టెంబర్ 26 నవభూమి:** అశ్వాపురం మండలం,మల్లెమడుగు గ్రామంలో గురువారం మాదిగ జేఏసి జిల్లా ఉపాధ్యక్షులు దేపంగి. వెంకటరమణ ముఖ్యనాయకుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని, జిల్లా యూనిట్ గా తీసుకొని యస్.సి వర్గీకరణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చేపడుతున్న మాదిగల మేలుకొలుపు రెండవ పెద్ద్యాత్ర్ యాత్రను జయప్రదం చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా మాదిగ జేఏసి జిల్లా నాయకులను, కార్యకర్తలను కోరినారు. ఈ కార్యక్రమంలో నందిపాటి సైదులు, సంద్ర నరేష్, గోద్ల నర్సింహారావు, వీరయ్య, లక్ష్మణ, నాగేశ్వరరావు, పండు పాల్గొన్నారు

## బిసి సాధికారిత సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా మాజీ హెల్త్ డైరెక్టర్ గడల



**కొత్తగూడెం సెప్టెంబర్ 26 నవభూమి ప్రతినిధి:** బి సి సాధికారిత సంఘం రాష్ట్ర అధ్యక్షులు గా మాజీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాస రావు ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. బి సి సాధికారిత సంఘం కౌన్సిల్ నిర్ణయం మేరకు బై లా లో పందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా గడల శ్రీనివాసరావు ను నియమించినట్లు దేవయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా గడలకు శుభాకాంక్షలు తెలిపారు

## హూవర్ డ్యామ్ జల విద్యుత్ స్ఫూర్తితో
# రాష్ట్రంలో మెరుగైన పద్ధతులు, రక్షణ చర్యలు

■ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధనశాఖ మంత్రి భట్టి విక్రమార్క





**కొత్తగూడెం సెప్టెంబరు 26 నవభూమి ప్రతినిధి:** అమెరికాలోని నేవడ, అరిజోన రాష్ట్రాల సరిహద్దులో కొలరాడో నదిపై ఎనిమిది దశాబ్దాల క్రితం నిర్మించిన అతిపెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టు హూవర్ డ్యామ్ ఎంతో ఆదర్శవంతమైందని, ఇక్కడి నీటి వినియోగం, అమలవుతున్న రక్షణ చర్యలు ఆచరించదగినవని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అమెరికాలో అధికారిక పర్యటనలో ఉన్న ఆయన బుధవారం రాష్ట్ర ప్రతినిధి బృందంలో గల ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్, స్పెషల్ సెక్రెటరీ కృష్ణ భాస్కర్ ఇంకా ఇతర అధికారులతో కలిసి హూవర్ డ్యామ్ ను సందర్శించారు. ఫెడరల్ గవర్నమెంట్ అధికారులు వారికి ప్రాజెక్టు వివరాలను స్వయంగా వివరించారు. తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడిన కాలంలో 1931-36 మధ్య నిర్మించిన ఈ ఆర్చ్ గ్రావిటీ నిర్మాణం ఒక ఇంజనీరింగ్ అద్భుతమని, ఇక్కడ గల 17 జనరేటర్ల ద్వారా 2080 మెగావాట్ల జల విద్యుత్తు ఉత్పత్తి అవుతుందని, తద్వారా మూడు రాష్ట్రాల విద్యుత్ అవసరాలను తీరుస్తుందని అధికారులు వివరించారు. ఈ ప్రాంతంలోని మూడు ప్రధాన పట్టణాల్లో ఉన్న 80 లక్షల మంది ప్రజల మంచినీటి అవసరాలతో పాటు సాగునీటి అవసరాలు కూడా హూవర్ డ్యామ్ తీరుస్తుందని వారు వివరించారు. 726 అడుగుల ఎత్తు, 1244 అడుగుల పొడవు ఉన్న ఈ డ్యామ్ వెనుక ఒక పెద్ద కృత్రిమ సరస్సు ఏర్పడిందని, పూర్తి నీటి నిలువ సామర్థ్యం ఉన్నప్పుడు 185 కిలోమీటర్ల పొడవున నీటితో విస్తరించి ఉంటుందని వివరించారు. ఏటా సుమారు 80 లక్షల మంది పర్యాటకులు దీన్ని సందర్శిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి అక్కడ జరుగుతున్న జల విద్యుత్తు ఉత్పాదకత, యంత్రాల సామర్థ్యం, నీటి లభ్యత, అడుగడుగునా ఏర్పాటు చేసిన రక్షణ చర్యలు, ఇంకా ఇతర సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. తెలంగాణలో గల జల విద్యుత్తు ప్రాజెక్టుల సమాచారంతో బేరీజు వేస్తూ హూవర్ డ్యామ్ జలవిద్యుత్తు ఉత్పాదకతను స్ఫూర్తిగా తీసుకొని మన ప్రాజెక్టుల సామర్థ్యం పెంపుదలకు, రక్షణ మెరుగుదలకు గల అవకాశాలను పరిశీలించాలని రాష్ట్ర అధికారులను కోరారు. ఈ సందర్భంగా 1931 నుండి 35 మధ్య జరిగిన డ్యామ్ నిర్మాణ దృశ్యాలను, ఫోటోలను డ్యామ్ అధికారులు ప్రదర్శించారు. వర్చువల్ రియాలిటీ సాయంతో బొగ్గు ఉత్పత్తి అద్భుతం అన్నారు భట్టి విక్రమార్క మైనెక్స్-2024 అంతర్జాతీయ ప్రదర్శనలో బుధవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాష్ట్ర ప్రతినిధి బృందంతో కలిసి వివిధ ప్రఖ్యాత కంపెనీల స్టాల్స్ ను సందర్శించారు. శాండ్విక్ కంపెనీ స్టాల్ లో ఏర్పాటు చేసిన అత్యాధునిక కంటిన్యూయస్ మైనర్ యంత్రాన్ని పరిశీలించారు. అనంతరం అదే స్టాల్లో ఏర్పాటు చేసిన వర్చువల్ రియాలిటీ మైనింగ్ టెక్నాలజీని స్వయంగా పరిశీలించారు. ఈ వర్చువల్ రియాలిటీ ద్వారా గని లోపల పరిస్థితుల్ని కళ్ళకు కట్టినట్టు చూపిస్తున్నందు వల్ల యంత్రాలను నడిపే ఆపరేటర్లు దీనితో మెరుగైన శిక్షణ పొందేందుకు అవకాశం ఏర్పడుతుందని నిర్వాహకులు తెలిపారు. అలాగే ఈ వర్చువల్ రియాలిటీతో గని యొక్క పని ప్రదేశానికి యంత్రాన్ని పంపించి అక్కడి పరిస్థితులను వెలుపలు నుండే అంచనా వేస్తూ బొగ్గును త్రవ్వొచ్చని, ఇది అత్యాధునిక మైనింగ్ పద్ధతిగా నిలుస్తుందని నిర్వాహకులు చెప్పారు. భట్టి విక్రమార్క మల్లు స్వయంగా వర్చువల్ రియాలిటీ సాంకేతికతను హెడ్ గేర్ ధరించి పరిశీలించారు. ఈ సాంకేతికత వల్ల కలిగే ప్రయోజనాలు అద్భుతం అని, ఈ ఆధునిక సాంకేతికత వల్ల కార్మికులకు చిన్న ప్రమాదం జరగకుండా ఉత్పత్తిలో పాల్గొనే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల రక్షణను దృష్టిలో పెట్టుకొని ఈ తరహా సాంకేతికతను ప్రస్తుత గనుల్లో మరియు భవిష్యత్తు గనుల్లో ఏర్పాటు చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలని బృందంలో ఉన్న సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్ ను కోరారు. ఈ ప్రదర్శనలో ఇంకా రాష్ట్ర ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సీతారాంపురం-1 అంగన్వాడి కేంద్రాలలో పోషణ్ అభియాన్

■ ముఖ్యఅతిథిగా అంగన్వాడి సూపర్వైజర్ సావిత్రి






**అశ్వాపురం సెప్టెంబర్ 26 నవభూమి:** అశ్వాపురం మండలం సీతారాంపురం గ్రామ పంచాయతీ పరిధిలోని బూర్గంపాడు ప్రాజెక్ట్ అశ్వాపురం మండలం సీతారాంపురం -1 అంగన్వాడి కేంద్రాలలో గురువారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా అంగన్వాడి సూపర్వైజర్ సావిత్రి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషణ్ అభియాన్ లో భాగంగా గర్భిణీ స్త్రీలు బాలింతలు 0 నుండి (ఆరు)6 సంవత్సరాల వరకు పోషకాహారం పై అవగాహన సదస్సు ఆరోగ్యం పై శ్రద్ధ చూపించడం వల్ల పుట్టే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని పుట్టిన పిల్లలకు తల్లిపాలు ఎంతో ఆరోగ్యమని ఈ సందర్భంగా తెలియజేశారు అంగన్వాడీ కేంద్రాలలోని గర్భిణీలకు శ్రీమంతాలు అక్షరాభ్యాసం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీలకు శ్రీమంతాలు పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీ, బాలింతలకు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకివాలని అన్నారు, కిషోర బాలికలకు అనిమియా వ్యాధి గురించి అవగాహనా కల్పించారు. ఆకు కూరలు, పండ్లు, క్యారెట్, బీట్రూట్ వంటి ఆహార పదార్థాలు తీసుకోమన్నారు. అనంతరం కేంద్ర%శ% లో ఏర్పాటు చేసిన పోషకార ఎక్సిబిషన్ నిర్వహించి వారికి సూచనలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో వి అరుణ, సిహెచ్ లలిత, కే సైదమ్మ, పివి విలాసం, ఎం జయమ్మ, వి విజయలక్ష్మి, ఆశ వర్కర్లు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, టీచర్స్, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ ఆదేశాలను అమలు చేయాలి

### కోనో కార్పస్ చెట్లను వెంటనే తొలగించాలి

### ఏఐఎస్ ఏఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి



**అశ్వాపురం సెప్టెంబర్ 26 నవభూమి:** అశ్వాపురం మండలం గ్రామపంచాయతీ పరిధిలోని కోనో కార్పస్ చెట్లు గతంలో చెట్లను నాటారు. ఈ చెట్లను నాటడం వల్ల శ్వాసకోశ వ్యాధులు వస్తాయని వెంటనే చెట్లను ఎక్కడున్నా తీసివేసి బాదం చెట్లు లేదా వేరే ఇతర మొక్కలు వేయాలని. జిల్లాలెక్టర్ ఆదేశాలు ఉన్నప్పటికీ అశ్వాపురం మండలం, అశ్వాపురం గ్రామంలో ఉన్నటువంటి, కోనో కార్పస్ చెట్లు, ప్రజలు తిరిగే కొన్ని ప్రదేశాలలో అశ్వాపురం నుండి గొందిగూడెం వెళ్లే రహదారికి ఇరువైపులా, అదేవిధంగా అశ్వాపురం నుండి కొమ్ముగూడెం వెళ్లే రహదారికి ఇరువైపులా ప్రజలు తిరిగే ప్రాంతంలో ఈ చెట్లను తీసివేయకుండా అలాగే ఉంచారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చిన్నపిల్లలు చదువుకునే పాఠశాల పక్కన ఈ చెట్లు తీసివేయకుండా అలాగే ఉంచారు. దీనివలన ప్రజలు శ్వాసకోశ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది. కావున గ్రామపంచాయతీల కార్యదర్శి వీటిపై దృష్టి సారించి కలెక్టర్ ఆదేశాలను అమలు చేయాలని 'కోనా కార్ప చెట్లను,వెంటనే తొలగించాలని, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి, ఈనపల్లి పవన్ సాయి డిమాండ్ చేశారు.

# నిషేధిత మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవు: గుండాల సిఐ రవీందర్



**గుండాల సెప్టెంబర్ 26 నవభూమి:** మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా మండలంలోని దామెర తోగు గ్రామాన్ని గుండాల సిఐ రవీందర్ విజిట్ చేయటం జరిగంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎవరైన అనుమానితులుగా కొత్త వ్యక్తులు కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లును గోప్యంగా ఉంచుతామన్నారు. నిషేదిత మావోయిస్టులకు సహాయ సహకారాలు అందించి ఇబ్బందులకు గురికావద్దని హెచ్చరించారు. కాలం చెల్లిన సిద్ధాంతాలను నమ్ముకుని తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని జన జీవన స్రవంతిలో కలిస్తే పోలీస్ శాఖ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని, తమ కుటుంబాలతో ఆనందంగా జీవించవచ్చని తెలిపారు. మావోయిస్టుల మాయమాటలు నమ్మి నిండు జీవితాలను అర్ధంతరం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. అమాయక ప్రజలను టార్గెట్ చేసుకుని మావోయిస్టులు తమ ఊబిలోకి దించుతూ వారి స్వలాభం కోసం అమయాకులను బలికొంటున్నారన్నారు. నిరుద్యోగులకు పోలీస్ శాఖ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఆదివాసీల అభివృద్ధిని అడ్డుకుంటున్న మావోయిస్టులను తరిమి కొట్టాలని అన్నారు. అదేవిధంగా వారోత్సవాల కల్వర్ట్స్ ను కూడా చెక్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీస్ సిబ్బంది మంగయ్య, వెంకటేశ్వర్లు, స్పెషల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పని ఒత్తిడిలో వ్యవసాయ విస్తరణ అధికారులు

- ఏఈఓలకు పని బారం తగ్గించండి
- ఎమ్మెల్యే డాక్టర్ రాగమయికి వినతి పత్రం

**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 26 :** క్షేత్ర స్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు అధిక పని భారం వలన ఒత్తిడితో సతమతవుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కు వినతిపత్రం ఇచ్చారు. గురువారం సత్తుపల్లి డివిజన్ ఏఈవోల సంఘం నాయకులు మాట్లాడుతూ సమస్యలను పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అనేక కార్యక్రమాలె న్నో వ్యయ ప్రయాసలకోర్చి విజయవంతం చేయటంలో లో ప్రముఖ పాత్ర పోషిస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారులు సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. ఎటువంటి సదుపాయాలు లేక తీవ్రమైన అసంతృప్తితో ఉన్నామన్నారు. గత ఏడు సంవత్సరాలుగా వ్యవసాయ విస్తరణ అధికారుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నప్పటికినీ ఏ ఒక్క సమస్య పరిష్కరించబడలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఐదు నుండి ఆరు రెవెన్యూ గ్రామాలు ఏడు నుంచి ఎనిమిది వేల ఎకరాల సాగు భూమికి ఒక ఏఇవో మాత్రమే ఉన్నారన్నారు. పోడు భూములు ఉన్న క్లస్టర్ లలో పది నుంచి పదిహేను వేల ఎకరాల సాగు భూమికి ఒక ఏఇవో మాత్రమే ఉన్నారన్నారు. రైతు బంధు, రైతు భీమా, పిఎం కిసాన్, పంట నష్టం సర్వేలు, పంట కోత ప్రయోగాలు, వంటి 49 రకాల మాయొక్క రెగ్యులర్ విధులు ఉన్నాయన్నారు. ఇవి కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇతర శాఖలలో చేపడుతున్న కార్య క్రమాలను పర్యవేక్షించ వలసి ఉంటుందన్నారు. సమయానుసారంగా ప్రత్యేక అధికారులుగా సేవలను అందిస్తూ తలకు మించిన భారాన్ని మోస్తున్నామన్నారు. ఇంత పని ఒత్తిడిని తట్టుకోలేక చాలా మంది ఏఇవో లు మానసిక ఒత్తిడితో అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు సమస్యలను పరిశీలించి ప్రతీ రెవెన్యూ



గ్రామానికి ఒకరి చొప్పున గ్రామ వ్యవసాయ సహాయకులు (విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ) లను నియమించి క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా పనిచేసే వాతారణం కలిపించవలసిందిగా కోరుతున్నామన్నారు. వ్యవసాయ శాఖ చేపట్టబోతున్న డిజిటల్ పంట సర్వేలో క్షేత్ర స్థాయిలో ఫీల్డ్ టూ ఫీల్డ్ తిరుగుతూ పంట సర్వే చెయ్యడం ఏఇవో లకు ఇబ్బందికరంగా ఉంటుందన్నారు . ముఖ్యంగా మహిళా అధికారులు ఏఇవో లుగా చక్కటి విస్తరణ సేవలను అందిస్తున్నప్పటికినీ ఒంటరిగా ఫీల్డ్ టూ ఫీల్డ్ తిరుగుతూ డిజిటల్ క్రాప్ సర్వే చేయడం సవాలుతో కూడుకున్న విషయమ న్నారు. అందువలన క్షేత్ర స్థాయిలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ లను నియమించిన తరువాత మాత్రమే డిజిటల్ పంట సర్వే చేపట్టవలసిందిగా కోరుతున్నామన్నారు. పొరుగు రాష్ట్రమైన ఆంధ్ర ప్రదేశ్ లో వ్యవసాయ శాఖలో ప్రతీ 1,000 ఎకరాలకు ఒక విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ లను నియమించారన్నారు. విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం గమనించాలన్నారు. గ్రామస్థాయిలో గ్రామ వ్యవసాయ సేవకులను నియమించడంతో పాటుగా క్షేత్ర స్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారుల సమస్యలపై ఏఇవో సంఘాలతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించా లని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డివిజన్ ఏఈఓలు అందరూ పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు

- మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ ఆధ్వర్యంలో
- రజకుల పెద్దలను సన్మానించిన పార్టీ శ్రేణులు



**అశ్వాపురం సెప్టెంబర్ 26 నవభూమి:** అశ్వాపురం మండలం మొండికుంట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ అధ్యక్షతన చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి రజక సంఘ నాయకుడు చెన్నూరి అంతయ్య, నెల్లిపాక సొసైటీ ఛైర్మన్ తుక్కాని మధుసూధన్ రెడ్డి పూలమాలలు వేసి రజక సంఘం నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలో కమటం నరేష్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి



(చిట్యాల) ఐలమ్మ ఆనాడు గడీలపై గళమెత్తి భూ పోరాటానికి నాంది పలికిన ఐలమ్మ బహుజన ఆత్మ గౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలుస్తారని స్మరించుకున్నారు. మహిళా లోకానికి స్ఫూర్తిగా నిలుస్తున్న వీరనారి ఐలమ్మ పేరును కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కోఠిలోని మహిళా విశ్వవిద్యాలయానికి ఆమె పేరును పెట్టిన విషయాన్ని గుర్తుచేసుకుంటూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి,మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత అని, ఆ యోధురాలి వారసులకు సముచిత గుర్తింపును కాంగ్రెస్ పార్టీ కల్పించిందని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో చాకలి (రజక)కుల పెద్దలను గౌరవ సన్మానాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,రజక సంఘం పెద్దలు మహిళలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రేపు నిరసన మహా ప్రదర్శన జయప్రదం చేయండి

**కొత్తగూడెం సెప్టెంబర్ 26 నవభూమి ప్రతినిధి:** సనాతన హిందూ ధర్మ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం జరగనున్న నిరసన మహా ప్రదర్శనను జయప్రదం చేయాలని హిందూ,కుల సంఘాలు పెద్దలు ఒక ప్రకటనలో కోరారు. కలియుగ దైవం శ్రీ తిరుమల వెంకటేశ్వర స్వామి వారి వద్ద జరిగిన అపచారాన్ని ఖండిస్తూ ఎంజి రోడ్ లోని గణేష్ టెంపుల్ నుండి విద్యానగర్ కాలనీ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం వరకు జరిగే ర్యాలీ జయప్రదం చేయాలన్నారు. హిందువుల మనోభావాలను కించపరిచిన వారిని వారి చేష్టలను ఖండిస్తూ నిర్వహించే ఈ నిరసన కార్యక్రమంలో కొత్తగూడెం పట్టణం , పరిసర ప్రాంత గ్రామాల నుండి ప్రతి ఇంటి నుండి హిందూ బంధువులందరూ పాల్గొని జయప్రదం చేయవలసినదిగా కోరారు. ఈ సమావేశంలో కొదమసింహం పాండురంగచార్యులు, విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు దారా రమేష్, ఇంద్రగంటి శంకర ప్రసాద్ శర్మ, కొడమంచిలి రాధాకృష్ణ శర్మ, పాలడుగు వర్ధన్ రావు, కన్నెగంటి కృష్ణమూర్తి, యెల్లండి పూర్ణచందర్ రావు, దండిభట్ల రామానుజన్ కుమార్ శర్మ, మెరుగు



చింతేశ్వర్, ఎం కిరణ్, మదన్ రెడ్డి, ఈ గిరిధరాచార్యులు,కొండవీటి దత్తాత్రేయ శర్మ,వాసిరెడ్డి ప్రసాద్, మారుగంటి సాయి గోపాల ఆచార్యులు, ఇతర హిందూ, కుల సంఘాలు పెద్దలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కూల్లో చాకలి అయిలమ్మ జయంతి



**టేకులపల్లి సెప్టెంబరు 26 నవాభూమి ప్రతినిధి:** టేకులపల్లి మండలం బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి అయిలమ్మ జయంతిని నిర్వహించారు. స్కూలు హెచ్ఎం ఎం.జ్యోతి రాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బొమ్మనపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల కాంప్లెక్సు హెచ్ఎం మంగిలాల్ ముఖ్య అతిథిగా పాల్గొని నివాళులు అర్పించారు. నేటి తరం ఆడపిల్లలు చాకలి అయిలమ్మ ధైర్యసాహసాలను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. సీఆర్ పిపాయం అబ్బయ్య, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# రైతులను విస్మరించిన ప్రభుత్వం

■ తక్షణమే రైతు భరోసా నిధులు రైతు ఖాతాల్లో వెయ్యాలి :

**గుండాల సెప్టెంబర్ 26 నవభూమి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఎలాంటి ఆంక్షలు లేకుండా చెయ్యాలని, కొత్త రుణాలు మంజూరు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) మండల అధ్యక్షులు బచ్చల సారన్న డిమాండ్ చేశారు. గురువారం గుండాల మండల కేంద్రంలో జరిగిన అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్) మండల కమిటీ సమావేశంలో తను మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసిందని ఈ వాగ్దానాలు అమలు చేయడంలో విఫలం అయిందని ఆరోపించారు. వర్షకాలం ప్రారంభమై నాలుగు నెలలు అవుతున్నప్పటికీ రైతు భరోసా రైతుల ఖాతాలో వేయకపోవడంతో రైతులకు పెట్టుబడికి డబ్బులు లేక ప్రైవేట్ వ్యాపారస్తులని ఆశ్రయించాల్సి వచ్చిందని రైతు భరోసా పథకం ద్వారా వెంటనే ఎకరాకు 7500 రూపాయలు రైతు ఖాతాలో వేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ పథకం నత్త నడకన నడుస్తుందని తక్షణం రెండు లక్షల రూపాయలు తీసుకున్న రైతులకు కూడా రుణమాఫీ అమలు




చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల మొదటి వారంలో కురిసిన భారీ వర్షాల మూలంగా రాష్ట్రవ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులకు మొక్కజొన్న, వరి పంటకు 50 వేల రూపాయలు, మిర్చి పత్తి పంటలకు లక్ష రూపాయలు ఎక్స్గ్రేషన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ నాయకులు జిల్లా నాయకులు కొమరం సీతారాములు, గడ్డం లాలయ్య, మరియు మండల నాయకులు ఈసం మంగన్న, పాయం ఎల్లన్న, కల్తీ మల్లన్న, వాగబోయిన సుందర్రావు, పర్షిక పొట్టయ్య, గోగ్గల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# జాగ్రత్తలు పాటించి విద్యుత్ ప్రమాదాల నుంచి బయటపడదాం

■ నాణ్యమైన విద్యుత్ ఉపకరణాలను వాడి

■ విద్యుత్ ఆదా చేద్దాం

■ పొలం బాట కార్య క్రమంలో విద్యుత్ యస్ఈ మహేందర్

**జూలూరుపాడు, సెప్టెంబర్ 26 (నవభూమి)** మండల పరిధిలోని అనంతారం గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గురువారం పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి విద్యుత్ శాఖ జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ మహేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు వాడటం వలన నాణ్యమైన విద్యుత్ ను పొందగలుగుతారని మోటర్లు, ట్రాన్స్ఫార్మర్ లపై లోడ్ తగ్గుతుందని, ఐ యస్ ఐ స్టాండర్డ్ కలిగిన నాణ్యమైన ఉపకరణాలు వాడుట వలన ప్రమా దాల నుంచి సురక్షితముగా బయట పడవచ్చునని సూచించారు. రైతులు విద్యుత్ వాడకం పట్ల జాగ్రత్త వహించాల్సి ఉంటుందని స్టార్టర్ బాక్సులు దగ్గర ఎర్త్ వాడాలని సమస్యలు ఏవైనా ఉంటే మీకు మీరుగా కాకుండా విద్యుత్ సిబ్బంది సహకారం తీసుకోవాలని కోరారు. వర్షాకాలంలో విద్యుత్ స్తంభాలు,ట్రాన్స్ ఫార్మర్, లైన్ వద్ద సమస్యలు ఉంటే వెంటనే స్పందించి విద్యుత్ సిబ్బందికి సమాచారం




అందించాలని విజ్ఞప్తి చేశారు.అవసరం ఉన్నప్పుడే విద్యుత్ వాడాలని నేటి విద్యుత్ పొదుపు రేపటి పెట్టుబడి అని అన్నారు.స్థానిక విద్యుత్ సిబ్బంది సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డి ఈ రంగస్వామి, ఏ డి ఈ యాసిన్, స్థానిక ఏ ఈ సతీష్,సబ్ ఇంజనీర్ ప్రవీణ్, ఎస్ ఎల్ ఐ నరసింహారావు, లైన్మెన్ రమేష్, జేఎల్ఎం భాస్కర్, హెల్పర్ లు వెంకటేశ్వర్లు, గోపాల్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జారేని కలిసిన మర్రిగూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు

**అన్నపురెడ్డిపల్లి సెక్టంబర్ 26 నవభూమి:** అశ్వారావుపేట స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను కలిసిన మర్రిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు. తమ గ్రామానికి అభివృద్ధి పనులు చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గాలం వలరాజు, విరబోయిన వెంకటేశ్వర్లు, కన్నయ్య, జంగిలి భిక్షం, విరబోయిన నాగరాజు, ముత్యం, గాలం కాటమరాజు, పంకు మరేశ్వరావు, గోపాలరావు, శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.





# పారిశుద్ధ్య కార్మికుల సేవలు విలువైనవి: డాక్టర్ రాందాస్





**అశ్వారావుపేట టౌన్ సెప్టెంబర్ 26 నవభూమి:** వివిధ గ్రామపంచాయతీ లలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో విలువైనవి అని అశ్వారావుపేట ( వినాయకాపురం) వైద్యాధికారి రాందాస్ అన్నారు. స్వచ్ఛతహి సేవలో భాగంగా అశ్వారావుపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సిబ్బందికి నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరంలో ఆయన ప్రసంగిస్తూ, నిజంగా మీరు చేస్తున్న సేవలు ఎంతో విలువైనవి అని, ఉదయాన్నే లేచి బజార్లు శుభ్రంచేసి, చెత్త అంత ట్రాక్టర్ లో తరలించడం చూస్తే, ప్రజలను ఆరోగ్యంగా ఉంచటంలో మీ పాత్ర చాలా ఉందని అన్నారు. అవన్నీ చేయకపోతే బజార్లు అన్ని అపరిశుభ్రంగా ఉండి, దోమలకు, ఈగలకు నిలయంగా మారుతాయి అని అన్నారు. ఈ పనులు అన్నీ మీరు ప్రతీ రోజూ చేయాలంటే, ముందు మీరు ఆరోగ్యంగా ఉండాలని, అందుకు మీరు చేతులకు గ్లౌస్ లు , ముఖానికి మాస్కులు, కాళ్ళకు బూట్స్ ధరించాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లే సమయం లో జాగ్రత్తలు పాటించాలి అని, ఆ పౌడర్ ను చాలా కిందకు వంగి చల్లాలని, లేకపోతే అందులోనూ క్లోరిన్ గాలిలో కల్సిపో తుందని, మన కళ్ళలో కూడా పడే ప్రమాదం ఉందని, బట్టల మీద పడితే, బట్టలను తినేస్తుందని తెలిపారు.



అలాగే ఈ ఆరోగ్య శిబిరం లో ప్రతీ సిబ్బంది బి.పి, షుగర్ పరీక్షలు చేయించుకుని, మందులు తీసుకుని, సక్రమంగా వేసుకోవా లని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫిమేల్ సూపర్ వైజ ర్ దుర్గమ్మ, హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్, పంచాయతీ సెక్రటరీ శ్రీ రామ్ మూర్తి, ఎ ఎన్ ఎం లు అరుణ, సుజాత, ఎం ఎల్ హెచ్ పి స్రవంతి, ఆశా లు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం



**అశ్వారావుపేట రూరల్ సెప్టెంబర్ 26 నవభూమి:** అశ్వారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అశ్వారావుపేట లోఉన్న మహాత్మ జ్యోతి రావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో వైద్యాధికారి రాందాస్ నాయక్ తన సిబ్బందితో వైద్య శిబిరం నిర్వహించారు. జ్వరం ఉన్న నలుగురు విద్యార్థులకు మలేరియా, డెంగ్యూ టెస్ట్ నిర్వహించారు. అందరికీ నెగెటివ్ ఫలితాలు వచ్చాయి. వివిధ రకాల రుగ్మతలకు ఉచితంగా మందులు అందజేశారు. జ్వరంతో ఉన్న వారికి రాడికల్ చికిత్సలు చేసారు. ఎవరికీ మలేరియా లేదు అని ఫలితాలు వచ్చాయి. వర్షా కాలంలో సాధారణంగా వచ్చే జ్వరాలు అని, ఈ వర్షా కాలంలో కాచి చల్లార్చిన నీటిని తాగాలని, జ్వరం వస్తె వెంటనే ఆశాను కానీ, హెల్త్ అసిస్టెంట్ ను  కానీ , ఎ.ఎన్ ఎం ను కానే సంప్రదించి, తగు సలహా పొందాలని వైద్యుడు సూచించారు. ఈ వైద్య శిబిరంలో వైద్య సిబ్బంది ప్రసాద్, సుజాత, ఎం ఎల్ ఎ చ్ పి స్రవంతి, స్టాఫ్ నర్సు పావని, పాఠశాల ప్రిన్సిపాల్ రేణుకా రాణి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## చర్ల జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు





**చర్ల సెప్టెంబర్ 26 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల చర్ల నందు మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ రెండవ సంవత్సరం విద్యార్థులు ఫ్రెషర్స్ డే ని నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి హెచ్. వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి పిల్లలను ఉద్దేశించి ప్రసంగిస్తూ క్రమశిక్షణతో మంచి నడవడిక తో లెక్చర్లు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని చక్కగా చదువుకుని చర్ల కళాశాలకు జిల్లాకి రాష్ట్రస్థాయిలో మంచి పేరుని, గుర్తింపుని తీసుకురావాలని సూచించినారు. కళాశాల ప్రిన్సిపల్ నరేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి దుమ్ముగూడెం కళాశాల ప్రిన్సిపల్ శ్రీ కృష్ణవేణి, జిజెఎల్ఏ జిల్లా అధ్యక్షులు మణుగూరు కళాశాల లెక్చరర్ ఖుర్షీద్ అహ్మద్, లైబ్రేరియన్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు గరుడాచలం, కస్తూర్బా విద్యాలయం చర్ల ఎస్ఓ, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తదనంతరం విద్యార్థినీ, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడినవి

## విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపల్ పరిధిలో స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా  గాగ్గిలాపూర్ తండా లో (డ్వాక్రా) స్వయం సహాయక సంఘాల మహిళ గ్రూప్ సభ్యులతో ప్లాస్టిక్ బ్యాన్ లో భాగంగా జట్ బ్యాగులు తయారు చేయడం (హ్యాండ్ క్రాఫ్ట్) జరిగింది, అదేవిధంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో పరిసరాల పరిశుభ్రత పైన పాటలు డ్యాన్ సింగ్ కార్యక్రమాలను చేపట్టినారు,

# గడీ దొరలను గడగడ లాడించిన ధీశాలి చాకలి ఐలమ్మ

■ జయంతి వేడుకలు నిర్వహించిన రజకులు



**జూలురుపాడు, సెప్టెంబర్ 26 (నవభూమి)** మండల పరిధిలోని వినోభానగర్ గ్రామంలో గురువారం చాకలి ఐలమ్మ 129 వ జయంతి ని పురస్కరించుకొని గ్రామ రజకులు వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్య క్రమ నిర్వాహకులు సిరికొండ శుభాకర్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం సాయుధ పోరాటం లో గడీ దొరలను గడగడలాడించిన ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని కీర్తించారు.విస్నూరు సంస్థానం దొర రామ చంద్రా రెడ్డి కి వ్యతిరేకంగా పోరాడి లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచిందని అటువంటి గొప్ప వ్యక్తి చాకలి ఐలమ్మ అని ఆమె పేరును తెలంగాణ ప్రభుత్వం గుర్తించి హైదరాబాద్ మహిళా కళాశాలకు నామ కరణం



చేయటం అభినందనీయం అని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంలో రజకులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.రజక ఫెడరేషన్ కు నిధులు మంజూరు చేసి ఆర్థిక సహాయం అందించి రజకుల ను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముదిగొండ రమేష్, సిరికొండ పెద్ద నరసింహారావు,తంభారపు శ్రీను, సిరికొండ కృష్ణ, నరసింహారావు, ముదిగొండ వెంకన్న, వెంకటేశ్వర్లు, వేణు,భద్రమ్మ, శ్రీలత, లక్ష్మయ్య, వెంకట రామయ్య, పగిళ్ల చిన్న నాగేశ్వరావు, నాగయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో....**

తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. గురువారం మండల పర్యటనకు విచ్చేసిన బిజెపి పార్టీ నాయకులు తాండ్ర వినోద్ రావు పాపకొల్లు గ్రామంలో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమాలలో వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలు



**అశ్వాపురం సెప్టెంబర్ 26 నవభూమి:** అశ్వాపురం మండల కేంద్రంలోని వృద్ధాశ్రమాలలో అక్టోబర్ ఒకటో తేదీన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారి  ఆదేశాలతో అశ్వాపురం గ్రామ పరిధిలోని మంచికంటినగర్ గ్రామంలో ఉన్న ఆరిఫా అండ్ రోషిని, వృద్ధాశ్రమం మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలోని మానవీయ వృద్ధాశ్రమంలో వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా గురువారం  వృద్ధాశ్రమంలో వయోవృద్ధుల చేత క్రీడా  సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది.




ఈ కార్యక్రమంలోని ఆరిఫా అండ్ రోషిని వృద్ధాశ్రమ నిర్వాహకులు షహనాజ్ బేగం, మెహరాజ్ దంపతులు పాల్గొని ఆశ్రమంలోని వృద్ధుల చేత ఆటలు ఆడించి పాటలు పాడించడం జరిగినది అదేవిధంగా వయోవృద్ధుల దినం వారోత్సవాల సందర్భంగా అశ్వాపురం మండలం సీతారాంపురం గ్రామంలోని మానవీయ వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు ఆటల పోటీలను నిర్వహించారు. అధ్యక్షుడు వాసిరెడ్డి రమేష్ బాబు, సహాయ కార్యదర్శి ఆసా శ్రీనివాసరావు, కోశాధికారి వీరమాచినేని రాజశేఖర్, వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

# మాతృసస్థ సీపీఐ, ఏఐటీయూసీలో చేరిన గుత్తుల

■ పార్టీ కండువా కప్పి ప్రాథమిక సభ్యత్వాన్ని అందించిన సాబీర్ పాషా

■ ఉద్యమ భావాలున్న వ్యక్తి బూర్జువా పార్టీల్లో ఇమడలేరు: సాబీర్ పాషా




**కొత్తగూడెం సెప్టెంబర్ 26 నవభూమి ప్రతినిధి:** ఏఐటీయూసీ, సీపీఐలో సుదీర్ఘకాలం పనిచేసి పార్టీ వీడిన మాజీ ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుత్తుల సత్యనారాయణ తిరిగి మాతృ సంస్థలో చేరారు. ఈ మేరకు చుంచుపల్లి మండలం, బాబుక్యాంపు ఏరియాలోని సీపీఐ కార్యాలయం 'రజబ్ అలీ భవన్'లో గురువారం జరిగిన కార్యక్రమంలో గుత్తుల సత్యనారాయణకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ఎర్ర కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ప్రాథమిక సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ కమ్యూనిస్టు భావజాలం, పేద ప్రజలకోసం పోరాడే తత్వం ఉన్న వారు బూర్జువా పార్టీలలో ఇమడలేరని అన్నారు. ప్రజలకు, కార్మిక వర్గానికి మరింత సేవలు అందించేందుకు నిర్ణయం తీసుకొని తిరిగి పార్టీలో చేరేందుకు గుత్తుల ముందుకు వచ్చారని, పార్టీ, ప్రజాసంఘాల్లో ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. పదవులకోసం కాకుండా ప్రజాసేవకోసం ముందుకు వచ్చేవారిని పార్టీ ఆదరిస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు ముత్యాల విశ్వనాథం, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, వాసిరెడ్డి మురళి, జి.బీరస్వామి, భూక్య దస్రు, జక్కుల రాములు, యాండ్ర మహేష్, భాగం మహేశ్వరరావు, గోపి కృష్ణ, మూడు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ చైతన్య ఆధ్వర్యంలో లెనిన్ కాలనీలో దోమల మందు పిచికారి



**చర్ల సెప్టెంబర్ 26 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో డీఎంహెచ్వో డాక్టర్ చైతన్య గురువారం లెనిన్ కాలనీ లో జరుగుతున్నటువంటి దోమల మందు ఏ.ల్ సి.యం 5 శాతం పిచికారి ప్రోగ్రామ్ ను పరిశీలించడం జరిగినది. గ్రామస్తులను ఉద్దేశించి అందరూ తప్పకుండా వారి ఇండ్లలో దోమల మందు పిచికారిచేయించుకోవాలని, చాలామంది ఇంటిలో కాకుండా ఇంటి చుట్టుపక్కల మాత్రమే దోమల మందు పిచికారి చేయమని అంటున్నారు. అలా చేయటం వలన పలితం ఉండదు. అందరు ఇంటి లోపల మాత్రమే దోమల మందు పిచికారి చేయించుకోవాలి. అంతే కాకుండా ఫ్రైడే డ్రై డే పాటించాలి. దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలి తద్వారా మలేరియా డెంగ్యూ,చికెన్ గున్యా వ్యాధులను అరికట్టవచ్చు అని తెలియజేశారు. లెనిన్ కాలనీలో జరుగుతున్న హెల్త్ క్యాంప్ ని సందర్శించి తగు సూచనలు చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్, మెడికల్ ఆఫీసర్ పి హెచ్ సి చర్ల సబ్ యూనిట్ ఆఫీసర్ ధర్మారావు, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ వేణుగోపాలకృష్ణ, హెల్త్ సూపర్వైజర్ రాంప్రసాద్, మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ రామకృష్ణ, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ గీత హెల్త్ అసిస్టెంట్ నరసింహారావు, అనసూర్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## మాతా శిశు ఆస్పత్రిని సందర్శించిన కోనేరు చిన్ని



**కొత్తగూడెం సెప్టెంబర్ 26 నవభూమి ప్రతినిధి:** రామవరం లోని మాతా శిశు ఆసుపత్రిని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని రోగులను సౌకర్యాలను గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులు, డాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రత్యక్షంగా చూడటానికి వచ్చానన్నారు. పదిమంది వైద్యులు ఉండవలసిన ఆస్పత్రి లో ఇద్దరు వైద్యులు మాత్రమే అందుబాటులలో ఉండటం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. చాలామంది రోగులు జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల నుంచి వచ్చి ఇబ్బందులు పడుతున్నారు వచ్చిన వారికి సరైన వైద్యం అందించాలని సూచించారు. కోనేరు చిన్ని వెంట కాంగ్రెస్ నాయకులు ఉమర్,మామిడి రాజేశ్వర్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రావి రాంబాబు, మాజీ కౌన్సిలర్ మసూద్, రవి గౌడ్, తదితరులు ఉన్నారు.

## 27న గార్ల ఒడ్డు దేవస్థానంలో బహిరంగ వేలం పాట

**ఏనుకూరు, నవభూమి, సెప్టెంబర్ 26:** మండల పరిధిలోని గార్ల ఒడ్డు లో గల శ్రీ లక్ష్మీనరసింహ దేవస్థానంలో గల వివిధ రకాల దుకాణాలపై ఈనెల 27న బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఈవో ఎస్ వి డి ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా కొబ్బరికాయలు పూజా సామాన్లు, ఫ్యాన్సీ మరియు బొమ్మల దుకాణం,పాలు, బెల్లం, బియ్యం తో పాటు కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకొనుట, దీంతోపాటు కూల్ డ్రింక్స్ మినరల్ వాటర్ తదితర వాటిపై బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నామన్నారు . పాటలు పాల్గొనదలచిన వారు 11 గంటలకు దేవస్థానం వద్దకు రావాలని సూచించారు. వేలంపాట దక్కించుకున్న వారు దేవాదాయ శాఖ చట్టం అనుసరించి అధికారుల ఉత్తర్వులకు లోబడి పని చేయాల్సి ఉంటుందని తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోశాల పరిశీలన



**అశ్వారావుపేట టౌన్ సెప్టెంబర్ 26 నవభూమి:** అశ్వారావుపేట మండలంలోని వినాయకపురం చిలకల గండి ముత్యాలమ్మ తల్లి దేవస్థానం ఆవరణలో ఉన్న గోశాలను లయన్స్ క్లబ్ ప్రముఖులు పరిశీలించారు. గోశాల అభివృద్ధికి తోడ్పాటుగా పనులను శ్రీకారం చుట్టేందుకు లైన్స్ క్లబ్ ముందుకు వస్తుంది. గోశాలకు పకడ్బందీగా ఏర్పాట్లు లేకపోవడంతో గోవుల సంరక్షణ కోసం మరింత మెరుగుపరిచేందుకు గోశాలకు ఆనుకొని ఉన్న షెడ్డు పనులు పూర్తి చేసేందుకు పరిశీలించారు. చుట్టూ ప్రక్కల ఫినిషింగ్, ఆవరణలో గడ్డి విత్తనాలు నాటి గోవులకు గడ్డి ఉపయోగపడే విధంగా చేయాలని నిర్ణయించుకున్నారు. చిలకల గండి ముత్యాలమ్మ ఆలయానికి వచ్చిన సందర్శకులు గోశాలకు వచ్చే విధంగా అభివృద్ధి పనులు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు దూబకుంట్ల దుర్గారావు, ఉపాధ్యాయుల ప్రకాష్ రావు, కోటగిరి సీతారామస్వామి, కోటూరు చలపతిరావు, కోటగిరి మోహన్ రావు, బిర్రం వెంకటేశ్వరరావు, నల్లపు లీలప్రసాద్, తమ్మిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# వానకాలం పంట తరుణంలో రైతు భరోసా లేదా?

- పూర్తి రుణ మాఫీ చేయకుండా రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్
- సీతారామ రైతులకు భూమి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్న
- బీజేపీ నాయకులు తాండ్ర వినోద్ రావు



**జూలూరుపాడు, సెప్టెంబర్ 26 ( నవభూమి)-** కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో రైతు భరోసా పథకం ద్వారా ఎకరానికి 15 వేల రూపాయలు రైతులకు ఇస్తానని హామీ ఇచ్చింది. ఖరీఫ్ వ్యవసాయ తరుణం మించి పోతున్నా ఇంతవరకు ఊసు ఎత్తకపోవడం దారుణమని బిజెపి నాయకులు తాండ్ర వినోద రావు విమర్శించారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో బాగంగా మండలానికి గురువారం విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయకుండా అలవిగాని నిబంధనలు పెట్టి రైతులని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆక్షేపించారు.సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్చి జూలూరుపాడు నుంచి ఏనుకూరు వరకు సాగు నీరు అందించే రాజీవ్ లింక్ కాలువ నిర్మాణములో భూములు కోల్పోయిన రైతులకు ఒక నయా పైసా కూడా డబ్బులు ఇవ్వకుండా,మండల రైతులకు చుక్కనీరు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ రైతులను దగా చేసిందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.అనంతరం పడమటి నరసాపురం ,బేతాళపాడు, కరివారిగూడెం, కొమ్ముగూడెం, మాచినేనిపేట, సూరారం, పాపకొల్లు గ్రామాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్, వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్,తెల్లం నరసింహారావు,నున్న రమేష్,యువ మోర్చా జిల్లా అధ్యక్షులు వంశీ,దుద్దుకూరు కార్తీక్,చంద్రశేఖర్, బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్, భూక్య శ్రీను,భూక్య రమేష్,నిమ్మటూరి రామారావు, భూక్య రవి,బాలకృష్ణ ,పూరే వెంకటేశ్వర్లు, రాంబాబు, చరణ్, లక్ష్మయ్య,వాసు తదితరులు పాల్గొన్నారు.

# 'నా ఖమ్మం కోసం - నేను'కు స్పందన

- జిల్లా కలెక్టర్‌కు రూ.లక్ష చెక్కు అందజేసిన మనస్విని హిల్స్ నివాసులు



**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి, సెప్టెంబర్ 26:** మున్నేరు వరద భాదితుల సహాయార్ధం జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు "నా ఖమ్మం కోసం-నేను" సేవా కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నగరం 3వ డివిజన్ జయనగర్ కాలనీ, 23వలైన్ లోని మనస్విని హిల్స్ నివాసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లక్ష రూపాయిల చెక్కును కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గారికి విరాళంగా అందజేశారు.

# ఎల్‌ఎల్‌బిలో సీట్ సాధించిన దయాణ స్ఫూర్తి ప్రధాత

- ఐటిడిఏ పిఓ రాహుల్



**కొత్తగూడెం (భద్రాచలం) సెప్టెంబర్ 26 నవభూమి:** గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ గిరిజన సంక్షేమ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాల (బాలికలు ) దమ్మపేట మండలం గండుగులపల్లిలో ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదివిన విద్యార్థిని లా సెట్ ఎంట్రెన్స్ రాసి అత్యుత్తమ ర్యాంకుతో ఎల్‌ఎల్‌బిలో సీట్ సంపాదించి తోటి విద్యార్థినిలకు విద్య పట్ల మక్కువ కలిగించి వారిలో స్ఫూర్తి నింపడానికి మార్గదర్శకులుగా నిలవడం చాలా సంతోషమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం తన చాంబర్లో దమ్మపేట మండలం జగ్గారం గ్రామానికి చెందిన మడవి దయానా ఎల్ ఎల్ బి లా సెట్ ఎంట్రన్స్ రాసి 3500 ర్యాంకు సాధించి, హైదరాబాదులోని మహాత్మా గాంధీ లా కాలేజీలో సీటు సంపాదించిందని ఆయన అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాల గండుగులపల్లిలో ఇంటర్మీడియట్ వరకు చదివి ఎల్.ఎల్.బి చేయడానికి లా సెట్ ఎంట్రెన్స్ రాసిందని, ప్రస్తుతం ఆమె ఐదు సంవత్సరాల ఎల్ ఎల్ బి కోర్సు చేస్తున్నదని, దానికి ప్రోత్సాహంగా ఐటీడీఏ రిలీఫ్ ఫండ్ నుండి 36 వేల రూపాయలు ఆమెకు తల్లి సమక్షంలో అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. అనంతరం ఆమెను అభినందిస్తూ లా కోర్సు తోపాటు పై చదువులు కూడా చదివి ఉత్తమమైన ర్యాంకులతో పాసై ప్రత్యేక హెూదా గల ఉద్యోగం సంపాదించి జీవితంలో స్థిరపడి తల్లిదండ్రులకు విద్య నేర్పిన గురువులకు, మీ గ్రామానికి పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన అన్నారు

## కలెక్టరేట్‌లో ఘనంగా ఐలమ్మ జయంతి



**కొత్తగూడెం సెప్టెంబర్ 26 నవభూమి ప్రతినిధి:** వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని గురువారం జిల్లా కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి కలెక్టర్ జితేష్ వి.పాటిల్, డి.సి.ఎం.ఎస్.ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర మన భావితరాల వారికి ప్రతీక అని, తెలంగాణ వీరవనిత సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ, ధైర్యశాలి, భూపోరాటంతో మొదలుకొని సాయుధపోరాటం చివరి వరకు పోరాటం చేసిన వీరవనిత, తెలంగాణ ముద్దు బిడ్డ అని కులవృత్తిని ప్రోత్సహకరంగా సాగే సూచనలు చేయడం జరిగినది, విశ్వకర్మ పథకము చేతివృత్తులు వారు అధిక సంఖ్యలో నమోదు చేసుకొవాలని సూచించారు. ఈ కార్యాక్రమంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి రమాదేవి, డి.ఆర్.డి.ఒ.విద్యాచందన, మైనార్టి సంక్షేమాధికారి సంజీవ రావు, బి.సి.కమ్యూనిటి సంఘనాయకులు ఇంద్రాల దుర్గయ్య, సుంకర అజిత్, నేరెళ్ళ రమేష్, చిటికెన ముసలయ్య, ముదిగొండ రాంబాబు, సర్వేశ్, నీలావతి, లలిత, విజయలక్ష్మీ, అంజమ్మ, కొదుమురి, సత్యనారాయణ పాల్గొన్నారు.

## జయపాల్‌ను పరామర్శించిన టీఎన్జీవో నేత ఏలూరి శ్రీనివాసరావు





**తిరుమలాయపాలెం నవభూమి సెప్టెంబర్ 26-** ఖమ్మం జిల్లా టీఎన్జీవో నాయకులు వైరల్ ఫీవర్ తో ఖమ్మం నగరంలోని డాక్టర్ అంబటి విమల ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఈ విషయం తెలుసుకున్న గెజిటెడ్ ఆఫీసర్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు బుధవారం ఆస్పత్రికి వెళ్లి జయపాల్ ను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వైద్యురాలు అంబటి విమలను జయపాల్ ఆరోగ్య విషయమై వివరాలు సేకరించారు. వైరల్ ఫీవర్ తో బాధపడుతున్న జైపాల్ కొన్ని రోజుల పాటు విశ్రాంతి అవసరమని డాక్టర్ విమల సూచించారు అలాగే మాల మహానాడు జిల్లా నాయకులు జి ఎల్లయ్య చిలభత్తిని కనకయ్య తదితరులు ఆసుపత్రికి వెళ్లి జయపాల్ ను పరామర్శించారు

# చిట్యాల ఐలమ్మ జీవితం నేటి తరానికి ఆదర్శం

■ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి





**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 26 :** చిట్యాల ( చాకలి) ఐలమ్మ జీవితం నేటి తరానికి ఆదర్శమని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మెయిన్ రోడ్ లో గల బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే రాగమయి తో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పట్టణ రజక సంఘం అధ్యక్షుడు వీరువాడ నాగభూషణం ఆధ్వర్యంలో వేంసూర్ రోడ్ లో గల ధోబి కానాలో చాకలి ఐలమ్మ 192వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కనిక వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. ఆ స్ఫూర్తితో మహిళా లోకమంతా అన్ని రంగాల్లో ముందుకు కొనసాగాలన్నారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనునిత్యం పనిచేస్తుందన్నారు.కోటి మహిళా యూనివర్సిటీని చాకలి ఐలమ్మ యూనివర్సిటీగా నామకరణం చేయటం పట్ల హర్షనీయమన్నారు.రజక సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ధోబి కానలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దుస్స వెంకటేశ్వర్లు,సిపిఎం నాయకులు మోరంపూడి పాండు, సిపిఐ నాయకులు దండు ఆదినారాయణ, పి డి ఎస్ యు నాయకులు శరత్, ఆర్టీసీ యూనియన్ నాయకులు మల్లికార్జున్, రజక సంఘం నాయకులు టోపీ శ్రీను, పంతంగి నరసింహారావు, రామ్మూర్తి, బలుసుపాటి ధను,లారీ యూనియన్ అసోసియేషన్ నాయకులు పి ఎల్ ప్రసాద్, రిటైర్ ఉద్యోగస్తుల సంఘ నాయకులు సుబ్బారావు, మాల మహానాడు నాయకులు సుదర్శన్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఐ శ్రీను, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులతో పాటుగా వివిధ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రశస్త యాప్‌పై ఉపాధ్యాయులకు శిక్షణ

■ ఎంఈఓ పి ప్రసాదరావు







**అశ్వరావుపేట రూరల్ సెప్టెంబర్ 26 నవభూమి:** స్థానిక పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాల నందు ఉపాధ్యాయులకు రెండు రోజులపాటు దివ్యాంగ విద్యార్థులకు సంబంధించిన యాప్ పై ఉపాధ్యాయులకు శిక్షణను ఐఆర్పిల పర్యవేక్షణలో అందిస్తున్నారు. అలాగే సెప్టెంబర్ 26 చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నూతనంగా ఎంఈఓ బాధ్యతలు స్వీకరించబోతున్న సందర్భంగా పలు ఉపాధ్యాయులు నూతన ఎంఈఓ ను పూల బొకేలు అందజేసి శాలువాతో సత్కరించారు.

ఈ సందర్భంగా ఎంఈఓ పి ప్రసాదరావు మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు శిక్షణకు హాజరుకావాలని శిక్షణకు హాజరైన ప్రతి ఒక్కరు యాప్ పై అవగాహన కల్పించుకుని దివ్యాంగ పిల్లల వివరాలు నమోదు అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని తెలియజేశారు. అలాగే సెప్టెంబర్ 26న చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా వారిని స్మరించుకోవడం జరిగిందని, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం అహర్నిశలు పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు హరిత, టి వీరేశ్వర, వెంకయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు ప్రభాకరాచార్యులు, రామారావు, సోమరాజు, జ్యోతి, మల్లేశ్వరరావు నాయక్, బి హనుమంతు నాయక్, రాజు, సీసీఓ మహబూబ్, ఎం ఐ ఎస్ మాడి రమేష్, మెసెంజర్ శ్రీను, ఐఆర్పీలు రామారావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# షిరిడి సమాచార కేంద్రం విజయవాడలో ఏర్పాటు చేయాలి

■ భీమిరెడ్డి పుల్లారెడ్డి



**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 26 :** షిరిడి సాయి సంస్థాన్ ట్రస్ట్ సమాచార కేంద్రాన్ని విజయవాడలో ఏర్పాటు చేయడం ద్వారా సాయి భక్తులకు సౌకర్యంగా ఉంటుందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ మాజీ డైరెక్టర్ భీమిరెడ్డి పుల్లారెడ్డి గురువారం షిరిడీలో ట్రస్టు ఉప కార్య నిర్వహణ అధికారి తుకారం భావులే కు వినతి పత్రం అందించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి సాయినాధుని దర్శనం కోసం ఎక్కువమంది భక్తులు వస్తున్నారన్నారు. హైదరాబాదులో మాత్రమే సమాచారం కేంద్రం ఉందన్నారు. బెంగళూరులో సమాచార కేంద్రం ఏర్పాటు చేస్తే ఆలోచనలో ఉన్న షిరిడి సంస్థాన్ ట్రస్ట్ విజయవాడలోనూ ఏర్పాటు చేయాలని కోరారు. లక్షలాది మంది భక్తులకు ఈ సమాచార కేంద్రం ద్వారా ఉపయోగం ఉంటుందన్నారు.

## ఎన్‌సిసిలో ప్రవేశాలకు పరీక్షలు






**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబరు 26 :** జలగం వెంగళరావు ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాలలో గురువారం ఎన్సీసీలో చేరేందుకు మొదటి సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. తెలంగాణ 11వ బెటాలియన్ ఖమ్మం కమాండింగ్ ఆఫీసర్ సంజయ్ కుమార్ భద్ర ఆధ్వర్యంలో కళాశాలలో ఈ నియామకాలకు సంబంధించిన పోటీ పరీక్షలు జరిగాయి .జే వి ఆర్ కళాశాల విద్యార్థులతో పాటు దమ్మపేట ట్రైబల్ డిగ్రీ మహిళా కళాశాల విద్యార్థులు ఈ ప్రవేశాలలో పాల్గొన్నారు .విద్యార్థులకు దేహదారుఢ్య పరీక్షతోపాటు మౌఖిక, రాత పరీక్ష ద్వారా సుమారు 50 మంది విద్యార్థులకు ఎన్ సి సి ప్రవేశాలు కల్పించారు .ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ గోపి ఎన్ సి సి అడ్మిన్ ఆఫీసర్ నవీన్ యాదవ్, లలిత్ సింగ్ కళాశాలఎన్ సి సి కేర్ టేకర్ కె రవికుమార్ ఎన్ సి సి సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో మున్నేరు వరద బాధితులకు చేయూత

### భారత వికాస్ పరిషత్ జిల్లా అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్



**తిరుమలాయపాలెం నవభూమి సెప్టెంబర్ 26–** మున్నేరు వరద ముంపు బాధితులకు అదమా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సౌజన్యంతో భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం నగరంలోని మామిళ్లగూడెం ప్రాంతంలో ఉన్న మాధవ సేవ భవన్ లో మున్నేరు వరద బాధితులకు నిత్యవసర వస్తువులు వంట సామాగ్రి పంపిణీ చేశారు. బాధితులకు టోకెన్ ల ద్వారా నిత్యవసర సరుకులు,వంట సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధ్యులు మాట్లాడుతూ..అదమా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సౌజన్యంతో భారత వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసర వస్తువులు వంటసామాగ్రి పంపిణీ చేయడం సంతోషంగా ఉందని భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు. అలాగే కాళ్లు చేతులు కోల్పోయిన వారికి కూడా కృత్రిమ కాళ్ళను, చేతులను భారత్ వికాస్ పరిషత్ కార్యాలయం హైదరాబాద్ నందు ఉచితంగా అందుబాటులో ఉంటాయని సంస్థ బాధ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు, భారత్ వికాస్ పరిషత్ జిల్లా అధ్యక్షులు నేరెళ్ళ శ్రీనివాస్, భారత్ వికాస్ పరిషత్ నేషనల్ జాయింట్ సెక్రెటరీ నరేందర్ కృష్ణ, సౌత్ రీజినల్ సెక్రెటరీ వివి నాగేందర్,తెలంగాణ ప్రాంత సేవా కన్వీనర్ సదా శివ రెడ్డి,సీనియర్ జర్నలిస్ట్ పప్పుల వేణుగోపాల్ బోయినపల్లి చంద్రశేఖర్,అడ్వకేట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోశాల పరిశీలన



**అశ్వారావుపేట రూరల్ సెప్టెంబర్ 26 నవభూమి:** మండలంలోని వినాయకపురం చిలకల గండి ముత్యాలమ్మ తల్లి దేవస్థానం ఆవరణలో ఉన్న గోశాలను లయన్స్ క్లబ్ ప్రముఖులు పరిశీలించారు. గోశాల అభివృద్ధికి తోడ్పాటుగా పనులను శ్రీకారం చుట్టేందుకు లైన్స్ క్లబ్ ముందుకు వస్తుంది. గోశాలకు పకడ్బందీగా ఏర్పాట్లు లేకపోవడంతో గోవుల సంరక్షణ కోసం మరింత మెరుగుపరిచేందుకు గోశాలకు ఆనుకొని ఉన్న షెడ్డు పనులు పూర్తి చేసేందుకు పరిశీలించారు. చుట్టూ ప్రక్కల ఫినిషింగ్, ఆవరణలో గడ్డి విత్తనాలు నాటి గోవులకు గడ్డి ఉపయోగపడే విధంగా చేయాలని నిర్ణయించుకున్నారు. చిలకల గండి ముత్యాలమ్మ ఆలయానికి వచ్చిన సందర్శకులు గోశాలకు వచ్చే విధంగా అభివృద్ధి పనులు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు దూబకుంట్ల దుర్గారావు, ఉపాధ్యాయుల ప్రకాష్ రావు, కోటగిరి సీతారామస్వామి, కోటారు చలపతిరావు, కోటగిరి మోహన్ రావు, బిర్రం వెంకటేశ్వరరావు, నల్లపు లీలప్రసాద్, తమ్మిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఇల్లు కాలిన బాధితురాలిని పరామర్శించిన పిల్లి రవివర్మ, పుట్టి శ్రీను



**బూర్గంపాడు సెప్టెంబర్ 26 నవభూమి:** బూర్గంపాడు మండలంలోని కృష్ణ సాగర్ గ్రామ పంచాయతీలోని బత్తుల నగరం గ్రామానికి చెందిన సోడే వెంకటేష్ ఇల్లు ఈ శనివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ప్రమాదం శాతం కరెంట్ షార్ట్ సర్క్యూట్ జరగడం వలన ఇల్లు మొత్తం పూర్తిగా దగ్ధం అయ్యింది. ఈ విషయం తెలుసుకున్న జాతీయ మాల మహానాడు బూర్గంపాడు మండల అధ్యక్షులు పిల్లి రవి వర్మ ఆధ్వర్యంలో గురువారం బాధితులకు 4000 రూపాయలు సహాయం అందచేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు జిల్లా ఉద్యోగ సంఘ అధ్యక్షులు పుట్టి శ్రీనివాసరావు, జాతీయ మాల మహానాడు బూర్గంపాడు మండల అధ్యక్షులు పిల్లి రవి వర్మ మాట్లాడుతూ ఈ కార్యక్రానికి సహకరించిన దాతలు: పతక మూడి శ్రీనివాస్, ఎస్.కె యాకోబ్, ఎం విజయ్, బోగుల సంతోష్, రాజమండ్రి శ్రీనాథ్, చల్లా కిషోర్, కొట్టే రమేష్, నాగటి జాన్, తాటి రవి, బత్తుల రమేష్, దొంతిరెడ్డి సందీప్ రెడ్డి, అంతోటి నాగరాజ్, దొడ్డుపల్లి రవి, ఉసిల్ల రాజేష్ గార్లకు ధన్యవాదాలు తెలియజేసారు. భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచి గోవింద్, యశ్వంత్, సందీప్, కిషన్, బద్రి, తదితరులు పాల్గొన్నారు

## 30 న ఫార్మాసిస్టు పోస్టులకు జాబ్-మేళా

**హైదరాబాద్, సెప్టెంబర్ 26 , నవభూమి ప్రతినిధి:** ఉస్మానియా యూనివర్సిటీ లోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో ఫార్మసీ లో డిప్లొమా, డిగ్రీ, మాస్టర్స్ చేసిన వారికి ఈనెల 30 వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ చీఫ్ టీ. రాము తెలియచేసారు. అపోలో ఫార్మసీ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ జాబ్–మేళాను ఫార్మసిస్ట్, ఫార్మసీ అసిస్టెంట్ ఉద్యోగాలకి నిర్వహిస్తున్నట్టు తెలిపారు

## పాఠశాలలో దివ్యాంగ పిల్లలను ప్రశస్త యాప్‌లో నమోదు చేయండి





**జూలూరుపాడు, సెప్టెంబర్ 26 (నవభూమి)–** మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన "ప్రశస్త యాప్" పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ యాప్ ద్వారా ప్రతి పాఠశాల లో దివ్యంగ పిల్లలను గుర్తించి నమోదు చేయాలని సూచించారు.ప్రభుత్వం ప్రకటించిన 21 అంగవైకల్యం విభాగాలు ఉన్నాయి.తదుపరి వారిని స్క్రీనింగ్ చేసి వారి ప్రత్యేక అవసరాలను గుర్తించి దానికి అనుగుణంగా ప్రభుత్వం నుంచి సౌకర్యాలను కల్పిస్తామని మండల రిసోర్స్ పర్సన్స్ ఆర్ సాంబశివరావు,జె శ్రీనివాస్ లు తెలిపారు.ఈ ప్రశస్త యాప్ కార్య క్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారులు సైదులు,సతీష్ సందర్శించి తగిన సలహాలు,సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మి నర్సయ్య,సంజీవరావు, మీరా సాహెబ్,దేవేందర్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి





**ఎర్రుపాలెం, నవభూమి, సెప్టెంబర్ 26:** మండల పరిధిలోని మీనవోలు గ్రామం సమీపంలో గురువారం సాయంత్రం గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన జరిగింది. ఎర్రుపాలెం ఎస్సై వెంకటేష్ తెలిపిన వివరాల మేరకు మధిర పట్టణానికి చెందిన షేక్ షారుక్ (26) తన సొంత పనిపై ద్విచక్ర వాహనంపై మీనవోలు వచ్చి తిరుగు ప్రయాణంలో మధిర వెళు తుండగా మీనవోలు గ్రామ సమీపంలో గుర్తు తెలియని వాహనం వెనుక నుండి ఢీకొనగా షారుక్ అక్కడికక్కడే మృతి చెందారు.మధిర వట్టికొండ వారి వీధికి చెందిన మృతుడు షారుక్ కు భార్య,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.ఇతని తల్లిదండ్రులు ఇరువురు ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేశారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు

## డాడీస్ రోడ్ సేఫ్టీ క్యుఆర్ డెకల్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 26 (నవభూమి ప్రతినిధి)** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డాడీస్ రోడ్ సేఫ్టీ క్యుఆర్ డెకాల్ నుఎమ్మెల్యేకెపి.వివేకానంద్ ఆవిష్కరించారు.

# పోరాటస్ఫూర్తికి ప్రతీక వీర వనిత చాకలి ఐలమ్మ



**ఖమ్మం - నవభూమి, సెప్టెంబర్ 26:** పోరాట స్ఫూర్తికి ప్రతీకగా వీర వనిత చాకలి ఐలమ్మ నిలుస్తారని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకుని గురువారం అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో వీరనారి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీక అని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసి వీర వనితగా చరిత్రలో నిలిచి పోయారని, అటువంటి వీరవనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంఘ సేవకురాలిగా, భూమి, భుక్తి కోసం, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమ స్ఫూర్తిదాయకం అని, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని, ఆమె ఆశయాలను నేటి తరం వారు కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. రాజేశ్వరి, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కె. రవిబాబు, ఇంచార్జ్ ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, కలెక్టరేట్ ఏవో అరుణ, సూపరింటెండెంట్ కె. శ్రీనివాస్ రావు, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు

- రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు:జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పాలేరు ఎడమ కాల్వ కట్టను నిరంతరం పర్యవేక్షిస్తున్నాం
- శాశ్వత పరిష్కారం కోసం కట్టను 10 అడుగులు వెడల్పు పెంచుతాం
- పాలేరు ఎడమ కాల్వ నీటి విడుదల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం నవభూమి,సెప్టెంబర్ 26**: పాలేరు ఎడమ కాల్వ ఆయకట్టుకు సంబంధించి జిల్లాలో చివరి భూముల వరకు సాగునీరు అందిస్తామని, రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. కూసుమంచి మండలం హట్యాతండా లోని పాలేరు ఎడమ కాల్వ నీటి విడుదల ప్రక్రియను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం పరిశీలించారు. పాలేరు ఎడమ కాల్వ కట్ట వైపు ఊట నీటిని 100 హెచ్.పీ. సామర్థ్యం గల 11 మోటార్ల ద్వారా సుమారు 200 క్యూసెక్కుల నీటిని కాలువలోకి ఎత్తి పోసే ప్రక్రియను, అసిస్టెంట్ ఇంజనీరింగ్ విద్యుత్ ఆపరేషన్ విభాగాన్ని కలెక్టర్ పర్యవేక్షించారు. నీరు ఎలా వచ్చిందో క్షుణ్ణంగా తెలుసుకున్నారు. పాలేరు నుంచి జుజ్జుల్రావు పేట వైపు కట్ట చివరి వరకు నడిచి కట్ట పటిష్టతను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్లి మాట్లాడుతూ, పాలేరు ఎడమ కాల్వ క్రింద ఆయకట్టు ఉన్న రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు తప్పనిసరిగా అందిస్తామని కలెక్టర్ తెలిపారు. పాలేరు ఎడమ కాల్వ ద్వారా 2500 నుంచి 3000 క్యూసెక్కుల సాగునీటి విడుదల చేస్తున్నామని, ప్రస్తుతం 10.9 అడుగుల ప్రవాహం మేర నీరు విడుదల అవుతుందని అన్నారు. క్రమక్రమంగా నీటి ప్రవాహం పెంచుతూ ఆయకట్టుకు నీరు విడుదల చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. వానాకాలం పంట సంరక్షణ కోసం చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని, రైతులు ఆందోళన చెందవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా ఇర్రిగేషన్ ఇఇ అనన్య, కూసుమంచి తహసీల్దార్ సురేష్, ఇర్రిగేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సజావుగా ఓపెన్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి:స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ

**ఖమ్మం,కలెక్టరేట్, సెప్టెంబర్ 26:** ఖమ్మం జిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. గురువారం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల నిర్వహణపై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఓపెన్ స్కూల్ సొసైటీ టెన్త్, ఇంటర్ పరీక్షల షెడ్యూల్, జిల్లాలో పరీక్ష రాస్తున్న విద్యార్థుల సంఖ్య, పరీక్ష నిర్వాహణకు చేస్తున్న ఏర్పాట్లు తదితర అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అక్టోబర్ 3 నుంచి అక్టోబర్ 9 వరకు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలకు జిల్లా నుంచి 340 మంది టెన్త్ అభ్యర్థులు, 373 మంది ఇంటర్ అభ్యర్థులు హాజరు కానున్నారని, ఈ పరీక్షలను సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఖమ్మంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను ఓపెన్ 10వ తరగతి పరీక్షలు, రిక్కాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఇంటర్ పరీక్షల నిర్వహణకు పరీక్ష కేంద్రాలుగా ఎంపిక చేశామని, ఈ పరీక్షా కేంద్రాలలో అవసరమైన అన్ని రకాల మౌళిక వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఓపెన్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్లలో జరుగుతాయని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఒక సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రం పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ షాప్ లను మూసి వేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రం వద్ద అవసరమైన భద్రత కల్పించాలని, ప్రశ్న పత్రాల తరలింపుకు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద ఏఎన్ఎంతో ఓఆర్ఎస్, ఇతర మందులతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని వైద్యారోగ్య శాఖ అధికారికి సూచించారు.

పరీక్ష కేంద్రాల రూట్ లలో అవసరమైన మేర ఆర్టీసీ బస్సులను నడపాలని అన్నారు. పరీక్షలు పూర్తయిన తర్వాత ప్రతి రోజు పరీక్షా సామాగ్రిని తరలింపు చేయాలని అదనపు కలెక్టర్ పోస్టల్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందజేయాలని అన్నారు.

# సరిగమప సీజన్-16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ లాంచ్

- ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు.
- అక్టోబర్ 6 నుండి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు, మీ జీ తెలుగులో!




**ఖమ్మం, 26 సెప్టెంబరు (నవభూమి):** జీ తెలుగు ఆవిర్భావం నుంచి విలక్షణమైన ఫిక్షన్, నాన్ ఫిక్షన్ షోలు, సూపర్ హిట్ సినిమాలతో ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించేందుకు నిరంతరం కృషి చేస్తోంది. వినోదాల పరంపరను కొనసాగిస్తూ జీ తెలుగు పాపులర్ షో సరిగమప సరికొత్త సీజన్తో వచ్చేస్తోంది. మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తూ అత్యంత ప్రేక్షకాదరణతో విజయవంతంగా 15 సీజన్లు పూర్తిచేసుకున్న జీ తెలుగు సరిగమప తన తదుపరి సీజన్ను ఘనంగా ప్రారంభిస్తోంది. సరిగమప సీజన్ -16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ సెప్టెంబర్ 29న, సాఎ. 6:00 ప్రారంభం, అక్టోబర్ 6 నుండి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు మీ జీ తెలుగులో మాత్రమే!

తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన గాయకులకు ప్రోత్సహించే లక్ష్యంతో డ్యాన్సింగ్, సింగింగ్ షోలతో మట్టిలో మాణిక్యాలను గుర్తిస్తోంది జీ తెలుగు. ఇందులో భాగంగానే విజయవంతంగా 15 సీజన్లు పూర్తి చేసుకున్న సింగింగ్ షో 'స రి గ మ ప' కొత్త సీజన్ ప్రారంభం కానుంది. ఈ సీజన్లో గాయనీ గాయకులు విలేజ్ వోకల్స్, సిటీ క్లాసిక్స్, మెట్రో మెలోడీస్ అనే మూడు జట్లుగా పోటీపడతారు. ఈ జట్లకు మెంటర్లుగా రేవంత్, రమ్య బెహరా, అనుదీప్ దేవ్ నాయకత్వం వహిస్తారు. ఈ సీజన్ కు ఎనర్జిటిక్ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తుండగా, సంగీత దర్శకుడు కోటి, ప్రముఖ గాయని ఎస్పీ శైలజ, పాటల రచయిత కాసర్ల శ్యామ్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించనున్నారు.

జీ తెలుగు చీఫ్ కంటెంట్ ఆఫీసర్ - అనురాధ గూడూరు మాట్లాడుతూ, "యువ, అసాధారణ ప్రతిభావంతులకు ఎల్లప్పుడూ లాంచ్ ప్యాడ్ గా ఉన్న జీ తెలుగు సరిగమప సీజన్ 16 ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. ఈ సీజన్లో సింగింగ్ యూత్ ఐకాన్ కోసం పోటీ జరుగుతుంది. ప్రతి సీజన్ మాదిరిగానే ఈ సీజన్లోనూ ప్రతిభావంతులైన గాయనీ గాయకులను ప్రోత్సహించడమే మా లక్ష్యం. ఇప్పటికే మనం చూసిన ఎనర్జీ, ప్యాషన్, టాలెంట్ చెప్పుకోదగ్గవి. తమ కలలను నిజం చేసుకోవడమే కాకుండా లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చే ఓ వేదికను అందించడమే మా ఉద్దేశం. ఈ సీజన్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటుందని ఆశిస్తున్నాం' అంటూ ధీమా వ్యక్తం చేశారు.